కర్నూలు | నంద్యాల
వార్త
24 నవంబరు , 2023 శుక్రవారం పేజీలు 4

# సంగమేశ్వరంలో భక్తుల సందడి..



**కొత్తపల్లి,నవంబర్23,ప్రభాతవార్త :**

సప్తనదుల సంగమేశ్వరంలో గురువారం భక్తుల సందడి నెలకొంది.కృష్ణమ్మ ఒడి నుంచి గర్భాలయానికి చేరుకునేందుకు అవకాశముండటంతో భక్తులు అధికసంఖ్యలో తరలివస్తున్నారు.సప్తనదుల్లో స్నానాలు అచరించి ఎగువ ఉమామహేశ్వరున్ని గర్భాలయాన్ని దర్శించుకున్నారు.శ్రీశైల జలాశయ నీటిమట్టం 839.8 అడుగులకు చేరడంతో ఇంకా ఒక అడుగు మేర గర్భాలయంలో జలాలు ఉన్నాయి.దాంతో నడుచుకుంటూ గర్భాలయం వద్దకు చేరుకుని సంగమేశ్వరున్ని భక్తులు దర్శించుకున్నారు.



## మహిళలకు సామాజిక.. న్యాయం ఎక్కడ..!

- ఎసీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలకు ఎలాంటి సబ్సిడీ రుణాలు ఇవ్వని వైకాపా ప్రభుత్వం
- అవసరమైతే సొంత నిధులు వెచ్చించి పేదలకు ఇళ్లపట్టాలు పంపిణీ చేస్తా
- మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి



2లో

**బనగానపల్లెరూరల్,నవంబర్23,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక తేదేపా కార్యాలయం నందు గురువారం బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ నిర్వహించింది సామాజిక సాధికార యాత్ర కాదని అది అధికార అహంకార యాత్ర అన్నారు.సామాజిక సాధికార యాత్ర నిర్వహించేందుకు అధికార యంత్రాంగం ద్వారా పొదుపు సంఘాల మహిళలను అలాగే ఇతర మహిళలను కూడా అక్కడికి తరలించారన్నారు.అనంతరం సభ నిర్వహించే సమయంలో ఈ వైకాపా నాయకులు స్టేజి పైన ఏర్పాటు చేసిన కుర్చీల్లో కూర్చొని అక్కడికి వచ్చిన మహిళలను మాత్రం రోడ్డు పై కూర్చోబెట్టడం దారుణమన్నారు.అదే విధంగా పట్టణంలోని స్థానిక ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించిన బస్సుల్లో యాత్ర నిర్వహించే సభాస్థలికి వారి మనుషులను తరలించారని ఆయన ఆరోపించారు.అలాగే వలంటరీ వ్యవస్థ ద్వారా డ్వాక్రా మహిళలను మరియు ఇతరులను బలవంతంగా సభకు రప్పించి కింద కూర్చోబెట్టడం స్త్రీలకు ఇచ్చే గౌరవం ఇదేనా అని ఆయన ప్రశ్నించారు.అదే విధంగా ఈ వైకాపా నాయకులు సామాజిక సాధికారం అంటున్నారని అయితే ఈ ప్రభుత్వం నిరుద్యోగుల కోసం కులాల పేరిట కార్పొరేషన్లు సృష్టించడం జరిగిందన్నారు.అదే కార్పొరేషన్ల ద్వారా ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీల్లో ఏ ఒక్కరికైనా రుణాలు ఇచ్చారా అని ప్రశ్నించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని సామాజిక వర్గాలకు సంబంధించిన వారి వారి కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు అందించిన ఘనత చంద్రబాబుకే...

## బాబుకు కుప్పం.. జగన్‌కు పులివెందుల

# డోన్ అంటే.. కెయి..!



2లో

- 'డోన్'ను వదలే ప్రసక్తే లేదన్న ఎంఎల్‌సి 'కెయి'
- మా 50ఏళ్ళ రాజకీయ చరిత్రనుంచి 'డోన్'ను తప్పిస్తారా
- టిడిపి ఇన్‌ఛార్జ్ దర్మారంను టార్గెట్‌చేస్తూ విమర్శల వెల్లువ
- బిసి జనార్దన్‌రెడ్డిపై సైతం పరోక్షంగా తీవ్రంగా సందించిన బాణాలు
- నీ నియోజకవర్గం చూసుకో... డోన్‌తో పనేందుకంటూ వ్యంగ్యాస్త్రాలు
- దర్మారంవద్ద ఏమున్నాయని ఇన్‌చార్జిగా ప్రకటించారని నిలదీత
- సర్వేలన్నీ కోట్ల-కెయిలే బుగ్గనకు ధీటని చెప్తుంటే దర్మారం ఎందుకు..?
- ఏడాది రాజకీయానికే దర్మారంకు 10కోట్లు ఖర్చయితే 50ఏళ్ళకు మాకెంత?
- ఒక్క పిలుపుతోనే మాకింత జనం.. దర్మారంకు ఉండేదంత కూలీ కార్యకర్తలే
- అబద్దాలు ఎన్ని చెప్పి అధిష్టానంతో టిక్కెట్ తెచ్చుకుంటావని చురకలు
- టిక్కెట్‌కోసం మరీ ఇంత దిగజారి తప్పుడు మాటల హామీలిస్తావా...

**డోన్, ప్రభాతవార్త :** డోన్ నియోజకవర్గంలోని తెలుగుదేశంపార్టీలో ఎంఎల్‌సి కెయి ప్రభాకర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నివురు గప్పిన నిప్పులావున్న అసంతృప్తి ఒక్కసారిగా కట్టలు తెంచుకుని భగ్గుమంది. డోన్‌కు టిడిపి ఇన్‌చార్జిగా దర్మారం సుబ్బారెడ్డిని ప్రకటించిన నాటినుంచి దూరం దూరంగా ఉంటూ వస్తున్న కెయి వర్గీయులు ఎంఎల్‌సి కెయి నాయకత్వంలో గురువారం ఏకంగా బలప్రదర్శనే చేసారు. జన్మదినోత్సవాన్ని కారణంగా చూపుతూ కెయి వర్గీయుల ఆహ్వానాన్ని అందుకున్న వారి అభిమానులు డోన్ పురవీదుల్లో భారీ హంగామాతో పెద్దపెట్టున బాణసంచా పేల్చుతూ భారీ ర్యాలీ నిర్వహించారు.



## చిరు వ్యాపారుల జీవనోపాధికి వెండర్,పార్కింగ్ జోన్లు ప్రారంభించిన ఎమ్మెల్యే ,నగర మేయర్

**కల్లూరు,నవంబరు 23,ప్రభాతవార్త**

చిరు వ్యాపారుల జీవనోపాధి దెబ్బతినకుండ ఉండేందుకు వెండర్ పార్కింగ్ జోన్ ఏర్పాటు చేశామని వాటిని సద్వినియోగం చేసుకోవాలని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి,నగర మేయర్ బివై రామయ్యలు చిరువ్యాపారులకు విజ్ఞప్తి చేశారు. గురువారం గుత్తి పెట్రోల్ బంక్ సమీప ఫ్లైఓవర్ కింద రూ.40లక్షల వ్యయంతో నిర్మించిన వెండర్,పార్కింగ్ జోన్లను పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి,నగర మేయర్ బివై రామయ్య, మున్సిపల్ కమీషనర్ భార్గవ తేజలు ప్రారంభించారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు నగరాన్ని సరికొత్త హంగులతో తీర్చిదిద్దుతున్నామన్నారు. నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు పార్క్ జోన్ల ఏర్పాటు శ్రీకారం చుట్టామని స్పష్టం చేశారు. మహానగరాలకే పరిమితమైన అనేక అభివృద్ధి కార్యక్రమాలు నగరంలో జరుగుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. చిరు వ్యాపారుల జీవనోపాధి దెబ్బ తిన కుండ వారి వల్ల ట్రాఫిక్‌కి ఇబ్బంది కలగకుండ నిరుపయోగ ప్రదేశంలో మంచి ఉద్దేశ్యంతో ఈ జోన్లను ఏర్పాటు చేశామని తెలిపారు. వినూత్న ఆలోచనలతో నగరాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నట్లు వెల్లడించారు. చిరువ్యాపారులు నష్టపోకుండ,ట్రాఫిక్‌కి ఇబ్బంది కలగకుండ చర్యలు తీసుకుంటున్నామని అందులో భాగంగానే ఏ క్యాంపులో కూడా ఫ్రూట్ షాపుల కోసం వెండర్స్ జోన్ ఏర్పాటు చేసి వ్యాపారులకు ఉచితంగా స్థానాలు ఇచ్చామని తెలిపారు. నిరుపయోగం అనుకునే ఖాళీ ప్రదేశాలను రకరకాలుగా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సంగాల సుదర్శన్‌రెడ్డి,గాజుల శ్వేతారెడ్డి, వైజ అరుణ,దండు లక్ష్మీకాంతరెడ్డి,కాశపోగు జయరాముడు, మున్సిపల్ అధికారులు ఎస్ఈ వేణుగోపాల్,ఎంఈ షాకీర్, డిఈఈ గోపాలకృష్ణ,ఏఈ భాను,సింగల్‌విండో ప్రెసిడెంట్ పందిపాడు శివశంకర్‌రెడ్డి,ఎద్దుల శివారెడ్డి,వైజా బాలచంద్రా రెడ్డి, పిడి భాష,అలంభాష,వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ.5.50 కోట్ల నిధులతో బీటీ రోడ్డు పనులు ప్రారంభం

**మిడుతూరు, నవంబర్23, ప్రభాతవార్త;** మండలంలోని చెరకుచెర్ల, జూపాడుబంగ్లా మండలం పారుమంచాల గ్రామాల మధ్య బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.5.50 కోట్ల నిధులతో పనులు ప్రారంభమయ్యాయని మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ తువ్వా చిన్నమల్లారెడ్డి, సర్పంచులు ఫణిభూషణ్‌రెడ్డి, స్వామిరెడ్డి తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న రహదారి పనులు పూర్తి అయితే ప్రజలు పడుతున్న ఇబ్బందులు భవిష్యత్‌లో ఉండవని ఆయన అన్నారు. అభివృద్ధి పనులకు కృషి చేసిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి, ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆటోపై ప్రమాదకరంగా కూలీల ప్రయాణం..!

**తుగ్గలి,నవంబరు 23,ప్రభాతవార్త**

కొంతమంది రోడ్డు భద్రతా నియమాలు పాటించకపోవడం వల్ల తమ ప్రాణాలతో పాటు పక్క వారి ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెట్టుతుంటారు. మండల పరిధిలోని పెండేకల్,తుగ్గలితో పాటు మండలంలోని మరిన్ని గ్రామాల్లో కూలీలకు పనులు లేకపోవడంతో ఆటో వాహన చోదకులు నిబంధనలను తుంగలోకి తొక్కి పరిమితికి మించి వ్యవసాయ కూలీలను ఎక్కించుకుని ఆటోతో వెళ్తున్నారు. కొంతమంది మహిళా కూలీలను ఆటో టాప్‌పై ఎక్కించుకుని ప్రమాదకరంగా కూలీ పనులకు తమ రాకపోకలు కొనసాగిస్తున్నారు. దీంతో ఆటోలో ప్రయాణం ఇబ్బందికరంగా మారినప్పటికీ అధిక సంఖ్యలో కూలీలను ఎక్కించుకుని కిటకిటలాడుతూ వెళ్తుండడంతో ఏదైనా ప్రమాదం సంభవిస్తే వారి కూలీల కుటుంబాల పరిస్థితి ఏంటి..? ప్రమాదాల వల్ల కూలీల కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని పలువురు తీవ్రంగా మండిపడుతున్నారు. వర్షాభావ పరిస్థితుల వల్ల తుగ్గలి మండలం కరువు కోరల్లో చిక్కుకోవడంతో వ్యవసాయ కూలీలకు పనులు లేక తమ కుటుంబాన్ని పోషించుకునేందుకు గ్రామాల్లో ఉపాధి కరువై ఆటోలలో కూలీ పనులకు ఒకరిపై ఒకరు కూర్చొని వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. పలు సందర్భాల్లో ఆటోలు అదుపుతప్పి బోల్తాపడి కొంతమంది ప్రాణాలు కోల్పోవడం లేదా మరికొంతమంది గాయాలపాలు కావడం తరచూ మనం చూస్తుంటాం ప్రమాదాలు జరిగేటప్పుడు



కొద్దిరోజులు అధికారులు హడావుడి చేసి కట్టడి చేస్తుంటారు ఆ తర్వాత పట్టించుకోకపోవడంతో ఆటో యజమానులు పరిమితికి మించి కూలీలను,ప్రయాణికులను ఎక్కించుకుని వెళ్తుంటారు. ఆటోల ప్రమాదం సంభవించక ముందే అధికారులు కట్టడి చేసి వ్యవసాయ కూలీలకు గ్రామాల్లోనే ఉపాధి పనులు కల్పించాలని పలువురు కూలీలు కోరుతున్నారు.

## అప్పుల భాద తాళలేక.. రైతు ఆత్మహత్య..!

**ఆదోని రూరల్,నవంబరు 23,ప్రభాతవార్త**

మండల పరిధిలోని అలసందగుత్తి గ్రామంలో అప్పుల భాద భరించలేక యువ రైతు తన పొలంలో చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం చోటు చేసుకుంది. మృతుడికి 1ఎకరా50సెంట్ల సొంత పొలం ఉండగా అదనంగా 10ఎకరాల పొలాన్ని కౌలుకు చేసి వరుస కరువు కాటకాలతో దాదాపు రూ.10లక్షలకుపైబడి అప్పులు ఉన్నందున చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య, కూతురు,కొడుకు ఉన్నారు.



## అర్హులైన వారందరికి వైఎస్సార్ కళ్యాణమస్తు,షాధితోఫా కింద రూ.3.59 కోట్ల జమ

**నంద్యాల, నవంబరు 23, ప్రభాతవార్త ప్రతినిధిః** జిల్లాలో వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీతోఫా పథకం కింద జిల్లాలో నాల్గవ విడతలో అర్హులైన 428 మంది జంటలకు రూ.3,59,10,000లు జమచేశామని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని తెలిపారు. గురువారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి విడియోకాన్ఫరెన్స్ నిర్వహించి వైఎస్సార్ కళ్యాణమస్తు, వెఎస్సార్ షాధితోఫా పథకం కింద జూలై-సెప్టెంబరు త్రైమాసికంలో వివాహం చేసుకున్న 10,511 మంది అర్హులైన జంటలకు రూ.81.64 కోట్ల ఆర్థికసాయాన్ని బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాల్లో జమచేశారు. జిల్లా కలెక్టరేట్ విడియోకాన్ఫరెన్స్ నుండి జిల్లా కలెక్టరు, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ యర్రబోతుల పాపిరెడ్డి,ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా,



ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, మైనార్టీ ప్రభుత్వ సలహాదారుడు హాబిబుల్లా, ఎపిఎస్పీడిసిఎల్ డైరెక్టరు శశికళారెడ్డి,రాష్ట్ర హస్తకళల డైరెక్టరు సునీత అమృతరాజ్,డిఆర్‌డిఏ పిడి శ్రీదర్‌రెడ్డి, సంక్షేమశాఖ డిడి చింతామణిలు పాల్గొని వీక్షించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ నూతనంగా వివాహం చేసుకున్న జంటల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం కళ్యాణమస్తు, షాధితోఫా పథకం కింద నంద్యాల జిల్లాలో నాల్గవ విడతలో అర్హులైన 428 మంది జంటలకు రూ.3.59 కోట్లు జమచేశామన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 71 మంది జంటలకు రూ.63,20,000లు, బనగానపల్లెలో 80 మంది జంటలకు రూ.66,40,000,నందికోట్కూరులో 61 మంది జంటలకు రూ,53,00,000లు, డోన్‌లో 61 మంది జంటలకు రూ.46,50,000లు, నంద్యాలలో 67 మంది జంటలకు రూ.58,80,000లు, పాణ్యంలో 26 మంది జంటలకు రూ,19,45,000లు,శ్రీశైలంలో 62 జంటలకు రూ.51,75,000లు జమచేసినట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా మాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రి పేదల గురించి అలోచించే వ్యక్తి అని కొనియాడారు.పెళ్లి అనేది ఎంతో కష్టతరమైన సందర్భంలో ప్రభుత్వం పేదల పెళ్ళిలకు పెద్దపీట వేసి ఆర్థికసాయం అందించడం గొప్ప విషయమన్నారు. ఎమ్మెల్యే శిల్పా రవి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మాట ఇచ్చిన ప్రకారం ముఖ్యమంత్రి వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాధితోఫా కింద పేద జంటలకు ఆర్థికసాయం అందించారన్నారు. అనంతరం జిల్లా కలెక్టరు జిల్లా పరిషత్ చైర్మన్ తదితర అతిథుల చేతులమీదుగా అబ్దిదారులకు చెక్కులను అందజేశారు.

## లారీ ఢీకొని.. యువకుడు మృతి

**కర్నూలు రూరల్,నవంబరు 23,ప్రభాతవార్త**

మండలంలో గార్గేయపురం పరిధిలోని నగరవనం సమీపంలో బైక్‌ను లారీ ఢీకొన్న ఘటనలో యువకుడు మృతిచెందిన ఘటన గురువారం ఉదయం చోటు చేసుకుంది. క్రిష్ణగురి మండలం పుట్లూరు గ్రామానికి చెందిన విజయ్ కుమార్(30) గురువారం తెల్లవారుజామున తన భార్య పుట్టినిల్లు అయిన ఉలిందకొండ నుంచి బావమరిది మహేష్ అలియాస్ మహేంద్రతో కలిసి పల్సర్ బైక్‌పై నంద్యాల జిల్లా నందికోట్కూరు మండలం బొల్లవరంలోని ఓ వివాహ వేడుకకు హాజరయ్యేందుకు బయలుదేరారు. ఉదయం సుమారు 7గంటల నుంచి 8గంటల సమయంలో మండలంలోని గార్గేయపురం పరిధిలో నగరవనం సమీపానికి చేరుకోగానే నందికోట్కూరు వైపు నుంచి కర్నూలు వైపు వస్తున్న ఐచర్ వాహనం ఎదురుగా వస్తున్న పల్సర్ బైక్‌ను ఢీకొంది. విజయ్‌కుమార్ తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మహేష్ అలియాస్ మహేంద్రకు కాలు విరిగి తీవ్ర గాయాలపాలయ్యాడు. క్షతగాత్రునికి కర్నూలు సర్వజన ప్రభుత్వ వైద్యశాలకు చికిత్స అందిస్తున్నారు. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు.



## మహిళా శక్తితో మహిళలే మహారాణులు

2లో

– సైకో జగన్ పాలనలో మహిళలకు రక్షణ కరువు – డోన్ టీడీపీ ఇన్‌చార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి

**బేతంచెర్ల,నవంబర్23,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ ప్రవేశపెడుతున్న మహిళా శక్తి పథకంతో మహిళలే మహారాణులుగా మారడం ఖాయమని,సైకో జగన్ పాలనలో మహిళలకు రక్షణ కరువైందని డోన్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి అన్నారు.గురువారం మండల పరిధిలోని గోరుమానుకొండ గ్రామంలో టీడీపీ మండల కనీ ్వనర్ యల్ల నాగయ్య అధ్యక్షతన జరిగిన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించడం ఖాయమని మహిళల కోసం టీడీపీ అమలుచేసే మహిళా శక్తి ద్వారా ప్రతి ఇంటికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందివ్వడం జరుగుతుందన్నారు.అలాగే 18 సంవత్సరాలు నిండిన....



# బాబుకు కుప్పం.. జగన్‌కు పులివెందుల డోన్ అంటే.. కెయి..!

(మొదటి పేజీ తరువాయి ) :

అనంతరం మధు ఫంక్షన్‌హాల్‌లో జరిగిన సభలో జన్మదినోత్సవ కేక్‌ను కట్‌చేసిన అనంతరం మాజీ మున్సిపల్ ఛైర్మన్ కోట్రికె ఫణిరాజ్ అధ్యక్షతన, మున్సిపల్ వైస్ ఛైర్మన్ టిఇ కేశన్నగౌడ్ ఆద్వర్యంలో జరిగిన సభలో కెయి ప్రభాకర్ ఆద్యంతం టిడిపి ఇన్‌చార్జి దర్మారం సుబ్బారెడ్డిని టార్గెట్‌చేస్తూ పేరును ప్రస్తావిస్తూ తీవ్రమైన పదజాలాన్ని ప్రయోగిస్తూ విమర్శణాత్మక బాణాలను ఎక్కుపెట్టారు. నేరుగానే ఆయనపై కెయి దుమ్మెత్తిపోశారు. అంతేగాకుండా తన సొంత నియోజకవర్గంలో రాజకీయం చేయడానికి చేతకాదుకాని పక్క నియోజకవర్గంలో టిక్కెట్ ఇప్పించి గెలిపిస్తాడంటూ బనగానపల్లి మాజీ ఎంఎల్‌ఏ బిసి జనార్దన్‌రెడ్డిపై పరోక్షంగా విమర్శలతో ధ్వజమెత్తారు. టిడిపి అధినేత చంద్రబాబుకు కుప్పం ఎలాగో... వైఎస్ జగన్‌కు పులివెందుల ఎలాగో... డోన్ నియోజకవర్గంకు కెయి కుటుంబం అలాగే వుంటుందన్నారు. డోన్ అంటే కెయి అన్నది 50ఏళ్ళ రాజకీయ చరిత్ర చెప్పున్న పచ్చిసత్యమని దీన్నెవరూ కాదనలేరని చెప్పారు. అబద్దాలు ఎన్నిచెప్పి టిక్కెట్ తెచ్చుకోదలిచావ్ అంటూ దర్మారంపై విరుచుకుపడ్డారు.

**ఏమి అర్హత ఉందని టిక్కెట్ అడుగుతున్నావ్....**

ఇన్‌చార్జి దర్మారం గురించి డోన్ నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసని ఆయన వ్యక్తిత్వం ఎలాంటిదో ఎలాంటి మాయమాటలతో జనాన్ని మోసం చేస్తారో ఇక్కడివాళ్ళకు తెలుసని పాపం టిడిపి అధిష్టానం తెలియక అబద్దాలను నమ్మి నిజమనుకుందని అన్నారు. ఆయనతో వాతలు పెట్టించుకోని వారంటూ ఎవరూ వుండరని చెప్పారు. ఎలాంటి అర్హతవుందని టిక్కెట్ అడుగుతున్నావంటూ దర్మారంపై విమర్శలను ఎక్కుపెట్టారు. సొంత గ్రామంలో వార్డుమెంబర్‌గా కూడా గెలవలేని స్థాయితో ఎంఎల్‌ఏ టిక్కెట్ ఎలా అడగాలని ఆశపడుతు న్నావంటూ ఆరోపించారు. 50ఏళ్లు రాజకీయం చేసి తనతోపాటు అన్న కెయి క్రిష్ణమూర్తిలు 50 ఏళ్ళపాటు డోన్ ప్రజలకు సేవచేసి ఈరోజు ఎవరో వస్తే వారికి అప్పచెప్పి తాము డోన్ నుంచి తప్పుకోవా లాయని కెయి ప్రశ్నించారు. నేనేకాదు అవసరమైతే తమ అన్న కెయి క్రిష్ణమూర్తికూడా అవసరమైతే డోన్‌లో పోటీచేస్తారని రాజకీయాల్లో రిటైర్‌మెంట్లు వుండవని చెప్పారు. కోట్ల సుజాతమ్మ ఎంఎల్‌ఏగా ఉన్నప్పుడు మొదలుకుని ఇప్పటివరకు నువ్ పెట్టిన వాతలనుంచి తప్పించుకున్నవారు డోన్ నియోజకవర్గంలో ఎవరూ లేరని అన్నారు.

**టిక్కెట్‌కోసం 730ఎకరాలు పంచుతానని చెప్తావా...**

తనకెక్కడ టిక్కెట్‌రాదోనన్న ఉద్దేశ్యంతో ఎన్నికల తర్వాత ఒక్కో కార్డుదారుని సెంటున్నర ప్రకారం ప్లాట్లు పంచుతానని ఇంత పెద్ద అబద్దాన్ని జనాలతోపాటు అధిష్టానాన్నికూడా నమ్మించేందుకు కపట పన్నాగం పన్నుతావాయంటూ విమర్శించారు. కార్డుదారులకు పంచాలంటే 730 ఎకరాలు కావాలని మీ అన్నదమ్ములందరికి కలిపి 40ఎకరాలు లేదుకాని 730 ఎకరాలు ఎక్కడినుంచి తెచ్చి పంచుతా వని ఎందుకు అబద్దాలు చెప్పి జనాలను మోసం చేస్తావన్నారు. అబద్దాలు చెప్పడానికి కూడా హద్దూపద్దూ వుండాలని అన్నారు. ప్రతి సర్వేకూడా దర్మారంకు ఏమాత్రం అవకాశాలు లేవని చెప్తుంటే ఈయన మాత్రం ఏడాదిలో పార్టీకోసం రూ.10కోట్లు ఖర్చుపెట్టుకున్నట్లు చెప్తున్నారని మరి ఏడాదికే అంత అయితే 50ఏళ్ళ రాజకీయానికి మాకెంత ఖర్చు అయ్యింటుందో తెలుసుకోలేదాయన్నారు.

**బిసి జనార్దన్‌రెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు:**

తన సొంత నియోజకవర్గంలో రాజకీయం చేతకాదు కాని డోన్‌లో టిక్కెట్ ఇప్పించి గెలిపిస్తాడంటూ పేరును ప్రస్తావించకుండా ఆయనకు ఒక ఫైనాన్స్ సంస్థయని దానిపేరే 'హింస' అన్నారు. ఈయన పార్టీ అధిష్టానంలో చక్రాలు తిప్పుతూ టిక్కెట్ ఇప్పిస్తానంటూ చెప్తున్నారన్నారు. మాకు కూడా ఎయిర్‌ఫోర్టు కాంట్రాక్టులు ఇప్పించివుంటే మేం కూడా పార్టీ కార్యక్రమాలతోపాటు, పార్టీకి కూడా ఆర్థికంగా అండగా వుండేవాళ్ళవంటూ విమర్శలతో దండెత్తారు. డోన్‌లో బుగ్గనను ఢీకొట్టాలంటే కోట్ల కెయి కుటుంబాలతోనే సాద్యమైతాదని ఇది జనం అందరికీ తెలిసిన విషయమన్నారు.

**మా నాన్న నేర్పిన రాజకీయం ఏంటో తెలుసా....**

మా నాన్న మాదన్న తమకు డోన్‌లో రాజకీయం ఎలా చేయాలో నేర్పించారంటూ గత 30ఏళ్ళకిందట జరిగిన సంఘటనను ఉదహరించారు. బాబులాల్ అనేవ్యక్తి తమ అన్న కెయి ప్రతాప్‌పై దాడిచేస్తే తిరిగి ఆ వ్యక్తికి ఎలాంటి శిక్షను విదించామో ఇప్పటికీ తన గురించి చెప్పుకుంటారని ఇది తన ఘణతఅంటూ తన రాజకీయంలోని మరో కోణాన్ని బహిరంగంగానే వేదికపైనుంచి కెయి ప్రస్తావించారు. దగ్గరివారికంతా తన నైజం గురించి తెలుసంటూ కెయి మాట్లాడారు.

**సర్వేచేసి అభ్యర్తిని ప్రకటించండి...లేదంటే...డిపాజిట్లు గల్లంతు:**

ఇప్పటికే ప్రతి సర్వే ఆర్థికమంత్రి బుగ్గనకు దర్మారం ఏమాత్రం సరితూగడని కోట్ల దంపతులుకాని, కెయి కుటుంబీకులు కాని ఆయనతో పోటీపడాలని సర్వేల్లో తేల్చాయన్నారు. మరో సారికూడా టిడిపి అధిష్టానం సర్వే చేయించుకుని అభ్యర్థిని ఖరారు చేయాలని లేదని మొండిగా ముందుకెల్తే డోన్‌లో డిపాజిట్లుకూడా దక్కవన్న అట్టిమేటంకూడా టిడిపి అధిష్టానానికి బహిరంగంగానే కెయి విదించారు. జనసమీకరణను చేపట్టడంలో మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ టియి కేశన్నగౌడ్, ఛైర్మన్ కోట్రికె ఫణిరాజ్, మాజీ ప్యాపిలి ఎంపిపి తొప్పెల శ్రీనివాసులు, అలేబాద్ పరమేష్, అలేబాద్ మల్లి కార్జున, జక్కసానికుంట్ల మహేష్, భూమా నాగన్న, కిరణ్‌యాదవ్, చిట్యాల మద్దయ్యగౌడ్, బేతంచెర్ల మండలం సర్పంచ్, మాజీ ఎంపిపి టిఇ శేషఫణిగౌడ్ క్రియాశీలకంగా పాల్గొనగా కార్యక్రమంలో కెయి వర్గీయులు ఆలంకొండ ఉస్మాన్, రఫి, మస్తాన్, టిఆర్ నగర్ పాలరాజ్, లీగల్ అద్వయిజర్ శ్రీనివాసభట్, రాజుగౌడ్, శంకర్‌గౌడ్, ఎద్దుపెంట రంగయ్య, గుమ్మకొండ శంకర్‌గౌడ్, మాజీ కౌన్సిలర్ కెయి శ్యాంకుమార్, కొత్తపల్లి రంజిత్‌కిరణ్, మాజీ గ్రంథాలయ బోర్డు మెంబర్ కేతపల్లి రాజు, చం ద్రపల్లి ఆచారి, సి నాగేశ్వరరావు, వై లక్ష్మీనారాయణ, యాపదిన్నె రంగన్న, పాతపేట యుగందర్, అబ్బిరెడ్డిపల్లి శ్రీను, రాజుగౌడ్, ఎల్లగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తిలో ఘనంగా సత్యసాయిబాబా 98వ జయంతి ఉత్సవాలు

--సముద్రాల నరేంద్ర దంపతుల ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు...



**వెల్దుర్తి, నవంబర్23, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణంలోని సత్యసాయి మందిరంలో సత్యసాయి భజనమండలి ఆధ్వర్యంలో గురువారం పుట్టపర్తి సత్యసాయిబాబా 98వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.వేకువ జామున సుప్రభాతసేవ,నగరసంకీర్తన అనంతరం సత్యసాయి మందిరంలో స్వామి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి మంగళహారతి ఇచ్చి ప్రత్యేక పూజలు చేశారు.పతాక ఆవిష్కరణ చేపట్టారు.రామాలయం ఆవరణలో సముద్రాల చంద్రకళ,సముద్రాల నరేంద్రలు తమ పెద్దలు సముద్రాల పుల్లయ్యశెట్టి,లక్ష్మీదేవమ్మల జ్ఞాపకార్థం తల్లి శ్రీమతి శమంతకమణితో కలిసి అన్నదానం ఏర్పాటుచేసి భక్తులందరికి వడ్డించారు.భజనమండలి కమిటీ వారు నరేంద్ర తల్లికి సత్యసాయిబాబా చిత్రపటాన్ని అందించారు.అదేవిధంగా సత్యసాయి ప్రైవేట్ పాఠశాలలో సైతం సత్యసాయిబాబా చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలు పారిశ్రామికవేత్త,సత్యసాయి భజనమండలి అధ్యక్షులు టి.సాయిప్రసాద్ చేతుల మీదుగా స్కూల్ కరస్పాండెంట్ జి.వి.రమణయాదవ్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సత్యసాయి భజనమండలి అధ్యక్షులు టి.సాయిప్రసాద్,కమిటీ సభ్యులు టి.కిశోర్,ఒంగోలుసాయి,టిఇ.బలరాంగౌడ్,ప్రకాష్,సురేష్‌యాదవ్,జలప్రతాప్,జి.వెంకటరమణయాదవ్,అవ్వమ్మవారిశాలశీను,హుస్సేన్,జనార్థన్ తదితరులు పాల్గొన్నారు.

## బాబుతోనే ప్రజలకు సంక్షేమ పాలన సాధ్యం - తెదేపా

**వెల్దుర్తి, నవంబర్23, ప్రభాతవార్త :** బాబుతోనే ప్రజలకు సంక్షేమ పాలన సాధ్యమని మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్,బొమ్మన రమాకాంత్‌రెడ్డి అన్నారు.వెల్దుర్తి పట్టణంలోని 12వ వార్డులో గురువారం బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమంలో వారు పార్టీ నాయకులు, కార్యకర్తలు,జనసేన పార్టీ నాయకులు,పవన్‌కళ్యాణ్ అభిమానులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ తెదేపా ప్రకటించిన మెనిఫెస్టోలో ఉన్న పథకాల గురించి ప్రజలకు వివరించారు.వైకాపా ప్రభుత్వం ఏదో ఒక కారణంతో నిబంధనలు అడ్డువస్తున్నాయని సంక్షేమపథకాలను నేడు ఆపేసి లబ్దిదారులను ముంచేస్తుందన్నారు.చంద్రన్న,లోకేష్ నాయకత్వంలో పార్టీకి మద్దతు పలకాలని వారు ప్రజలను కోరారు.రానున్నది తెదేపా ప్రభుత్వమే ధైర్యంగా ఉండాలని సూచించారు.వైకాపా ప్రభుత్వం చేస్తున్న పనులను ప్రజలు గమనిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు టిఇ.బలరాంగౌడ్,యువనాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి,నాయకులు వీరభద్రుడు,రామచంద్రనాయుడు,చిన్నగోపాల్‌గౌడ్,బజారు,సుధాకర్‌గౌడ్,రాఘవేంద్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అమలు జగనన్నతోనే సాధ్యం



**నందికొట్కూరు, నవంబర్ 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్య మవుతుందని వైకాపా నాయకులు తెలిపారు. గురువారం మండల పరిధిలోని మల్యాల గ్రామంలో వైకాపా మండల అధ్యక్షులు జి.రవికుమార్,జేసిఎస్ కన్వీనర్ ఓంకార్‌రెడ్డి, యం.పి.పి.మురళీకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పల్లెకు పోదాం కార్యక్రమం జరిగింది. ముందుగా గ్రామంలో ర్యాలీ, వైకాపా జెండావిష్కరణ చేశారు. అనంతరం సర్పంచ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతు ఎన్నికలల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసిన ఏకైక సి.యం.జగన్‌మోహన్‌రెడ్డి అని అలాంటి వ్యక్తిని తిరిగి మనం గెలిపించుకోవాలని పార్టీ కోసం అందరు కృషి చేయాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి కలిమున్నిసాబేగం, మార్కెట్‌యార్డు చైర్మన్ రాహాత్, బ్రాహ్మణకొట్కూరు సింగిల్ విండో చైర్మన్లు మద్దూరు సతీష్‌రెడ్డి, లక్ష్మికాంత్‌రెడ్డి, సర్పంచులు, యం.పి.టి.సి.లు, గృహసారథులు, వాలెంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వీధిదీపాలు ఏర్పాటు చేయాలి



**పత్తికొండ, నవంబరు 23, ప్రభాతవార్త :** గోపాల్ ప్లాజా దగ్గర,హంద్రీనీవా కాలువ బ్రిడ్జి దగ్గర వీధిదీపాలు ఏర్పాటు చేయాలని ఈఓ విద్యుత్ సిబ్బందికి ఆదేశించారు. హంద్రీనీవా కాలువ దగ్గర తమిళనాడుకు చెందిన అయ్యప్ప భక్తుడు,స్నానం చేస్తూ కాలువలో కొట్టుకుపోయిన ప్రదేశాన్ని ఈఓ గురువారం పరిశీలించారు. ఇక్కడ వీధిదీపాలు ఏర్పాటు చేయాలని ఆయన సిబ్బందికి ఆదేశించారు.

## జగన్‌తోనే రాష్ట్ర భవిష్యత్తు..



**దేవనకొండ, నవంబరు 23, ప్రభాతవార్త :** రాష్ట్ర భవిష్యత్తు అభివృద్ధి చెందాలంటే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని మరోసారి జగన్‌ను రాష్ట్ర సిఎంగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైసిపి మండల కన్వినర్ కప్పట్రాళ్ల మల్లికార్జున,ఎంపిపి భర్త లుముంబా,జేసిఎస్ మండల కోఆర్డినేటర్ రాజారెడ్డిలు అన్నారు. గురువారం మండలంలోని నల్లచెలిమిల గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలిన అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్బంగా గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్ల పాలనలో అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాన్ని అందించారన్నారు. రూ.16కోట్ల83లక్షలు సంక్షేమ పథకాల ద్వారా లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసిన ఘనత జగన్‌తోనే సాధ్యమైందనా న్నరు. అనంతరం గ్రామంలో ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాముడు, వైసిపి నాయకులు రామచంద్ర,వీరేష్,మద్యాహ్నమయ్య,మద్దిలేటి,రాజశేఖర్, గ్రామ వాలంటరీలు పాల్గొన్నారు.

## బ్లాక్‌హెల్త్ యూనిట్‌కు స్థల పరిశీలన



**పెద్దకడబూరు, నవంబర్ 23, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పెద్దకడబూరులో ఏర్పాటు చేసే బ్లాక్‌హెల్త్ యూనిట్‌కు ఎంఎల్‌ఏ ఆదేశాల మేరకు వైసిపి మండల కన్వీనర్ రాంమోహన్‌రెడ్డి,రోడ్డు డెవలప్‌మెంట్ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డిలు గురువారం స్థలాన్ని పరిశీలించారు.సుమారు రూ.32 లక్షలతో అంచనా వ్యయంతో నిర్మించే ఈ యూనిట్‌కు త్వరలోనే ఎంఎల్‌ఏ బాలనాగిరెడ్డి చేతులమీదుగా భూమిపూజ చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామాంజినేయులు హాస్పిటల్ ఇంచార్జ్ కృష్ణమోహన్,కాంట్రాక్టర్ కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నవెంకటేష్ కుటుంబాన్ని పరామర్శించిన టీడీపీ యువనాయకుడు గౌతమ్‌కుమార్‌రెడ్డి

**బేతంచెర్ల, నవంబర్23, ప్రభాతవార్త:** మండల పరిధిలోని శంకరాపురం గ్రామంలో చిన్నవెంకటేష్ అనే టీడీపీ కార్యకర్త మృతి చెందగా గురువారం టీడీపీ యువనాయకుడు గౌతమ్‌కుమార్‌రెడ్డి ఆయన భౌతికకాయానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయనతోపాటు స్థానిక నాయకులు ఉన్నారు.

## మహిళలకు సామాజిక.. న్యాయం ఎక్కడ..!

(మొదటి పేజీ తరువాయి ) :

దక్కుతుందన్నారు.అదే విధంగా ఈ వైకాపా ప్రభుత్వం మంచి పేరు కలిగినటువంటి డాక్టర్ బి.సుధాకర్ వంటి వారిని హత్య చేయడం జరిగిందన్నారు.అలాగే అణగారిన వర్గాల అందరిని అణిచివేయడం జరుగుతుందన్నారు.హత్యలు చేయిస్తూ వాటి పై తిరగబడిన వారిని హత్యాయత్నం కేసులు బనాయించి రౌడీషీటర్లుగా కేసులు నమోదు చేయిస్తున్నారన్నారు.ఇంతే కాకుండా అనేకమైన అక్రమ కేసులు పెట్టి భయాందోళనలకు గురిచేస్తున్న ఈ వైకాపా నాయకులకు సామాజిక సాధికారత గురించి మాట్లాడే హక్కులేదన్నారు.అలాగే ఈ వైకాపా నాయకులు ముస్లిం మైనార్టీల పై కపటప్రేమ చూపిస్తున్నారని గత తేదేపా హయాంలో మైనార్టీలకు రంజాన్‌తోఫాతోపాటు మైనార్టీ లోన్లను కూడా అందించడం జరిగిందని తెలిపారు.ఈ వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత మైనార్టీల సంక్షేమం కోసం ఉన్న దుల్హాన్ పథకాన్ని విస్మరించడం జరిగిందని ఈ పథకానికి అనేక నిబంధనలు పెట్టి అందరికి అందకుండా చేస్తున్నరన్నారు.అదే విధంగా కులవృత్తులు చేసుకునేవారు వారి వారి స్వయం ఉపాధి కోసం వారి వృత్తులను బట్టి సంబంధించిన పరికరాలను గత టీడీపీ ప్రభుత్వం ఇచ్చిందని ఈ వైకాపా ప్రభుత్వం దానిని కూడా విస్మరించడం జరిగిందన్నారు.అదే విధంగా పేద ప్రజల పై మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డికి ప్రేమలేదని బనగానపల్లె పట్టణంలో పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వనివ్వకుండా అడ్డుపడుతున్నారని వైకాపా నాయకులు అనడం ఎంతవరకు సమంజసమన్నారు.ఇళ్ల పట్టాలకు సంబంధించి పేద ప్రజలకు అనువైన ప్రాంతంలో ఇవ్వాలని కోరడం జరిగిందని ఎస్సార్బీసీ అనుకొని ఉన్న బఫర్ జోన్‌లో ఇవ్వకూడదని తాను అడ్డుకోవడం జరిగిందని తెలిపారు.తమ పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పై ఈ ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్‌చేసి జైల్లో పెట్టినప్పుడు తేదేపా ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపట్టడానికి ప్రభుత్వ స్థలాల్లో అనుమతించని ఈ ప్రభుత్వం నేడు వారి స్వార్థం కోసం ప్రధాన కూడళ్లలో ఉదయం నుండి సాయంత్రం వరకు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తూ సభను నిర్వహించడం జరిగిందన్నారు.ఈ వైకాపా నాయకులు ఒక్కొక్కరుగా ప్రజల్లోకి వెళ్లే ధైర్యం లేక గుంపులుగా వస్తున్నారంటూ ఆయన ఎద్దేవా చేశారు.రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ అఖండ మెజార్టీతో విజయం దక్కించుకుంటుందని అప్పుడు బనగానపల్లె నియోజకవర్గంలోని పేద ప్రజలందరికి ఒక్కొక్కరికి రెండు సెంట్లు చొప్పున ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరుగుతుందని అవసరమైతే తమ సొంత నిధులతో అనువైన ప్రాంతంలో స్థలాన్ని కొనుగోలుచేసి పేదలకు అందిస్తామని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి అంబాల రామకృష్ణారెడ్డి,ఎస్టీసెల్ కృష్ణనాయక్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర ప్రజలకు జగనన్నతోనే భవిష్యత్తు

**చాగలమర్రి, నవంబర్23, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే బంగారు భవిష్యత్తు ఉంటుందని మండల అధ్యక్షులు వీరభద్రుడు,జిల్లా జేసిఎస్ కోఆర్డినేటర్ షేక్ బాబులాల్,మండల కన్వీనర్ కుమార్‌రెడ్డిలు తెలిపారు.గురువారం మండలంలోని మద్దురు గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలనే కార్యక్రమం నిర్వహించి వైసీపీ జెండాను ఆవిష్కరించి సంక్షేమ పథకాల జాబితాను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజలకు జవాబుదారిగా పనిచేస్తు ఎవరికి ఎలాంటి సమస్య వచ్చిన పరిష్కరిస్తున్నరన్నారు.జగనన్న పాలనలో ప్రజల సమస్యలన్నింటిని పరిష్కరించడం జరిగిందని ప్రజలకు తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్ని 99శాతం అమలు చేయడం జరిగిందన్నారు.గత టీడీపీ ప్రభుత్వంలో ప్రజలకు ఏ ఒక్క సంక్షేమ పథకం అందివ్వలేదని ప్రజలు గమనించాలని వారు కోరారు.తిరిగి జగనన్నను ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటే ప్రజలకు సమస్యలు ఉండవని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో మహబూబ్ దౌలా,సింగిల్‌విండో అధ్యక్షులు దస్తగిరి,ఎంపిటిసి దేవమ్మ,మండల జేసీఎస్ కన్వీనర్ వెంకట్రామిరెడ్డి,సర్పంచ్ బంగారు షరీఫ్,సింగిల్‌విండో డైరెక్టర్ శ్రీనివాసులు,నాయకులు గణేష్‌రెడ్డి,అబ్దుల్లా,శివ,జమాల్‌వలి,సుదర్శన్‌రెడ్డి, రంగయ్య,వార్డుమెంబర్ షరీఫ్,బాబు ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీది నయవంచక బస్సుయాత్ర -మాజీ ఎమ్మెల్యే బుడ్డా



**నంద్యాల, నవంబరు 23, ప్రభాతవార్త ప్రతినిధిః** సామాజిక న్యాయానికి గొంతుకోసి ఇప్పుడు, నా ఎస్సీ, ఎస్టీ అంటూ వైసీపీ తలపెట్టిన సామాజిక బస్సుయాత్ర ఒక నయవంచన అని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి గురువారం ఆయన ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. అంబేద్కర్ విదేశీ విద్యలో ఆ మహనీయుని పేరు తొలగించి జగన్ విదేశీ విద్యగా మార్చి దళితుల ఆత్మగౌరవాన్ని జగన్‌రెడ్డి దెబ్బతీశాడన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ యువతకు ఉన్నతస్థాయి ఉద్యోగాలు కల్పించే స్కిల్ డెవలప్‌మెంటు శిక్షణ కేంద్రాలను నీరుగార్చారన్నారని మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. వారి కోసం తెలుగుదేశం ప్రభుత్వం అమలుచేసిన పథకాలు తుంగలో తొక్కారని అటువంటి వారు సామాజిక న్యాయం పేరుతో బస్సుయాత్ర చేపట్టడం నయవంచన కాక మరేమిటని ప్రశ్నించారు. నాసిరకం మద్యంతో శ్రమజీవులు, బడుగుల జీవితాలను నాశనం చేశారని 30 వేల మంది ప్రాణాలు తీసి అయా కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపిన ఘనత వైసీపీకి దక్కుతుందన్నారు. చంద్రన్న భీమా నీరుగార్చి 30 లక్షల అసంఘటిత రంగ కార్మికుల భద్రతను దెబ్బతీశారని ఇసుక, సిమెంటు రేట్లను పెంచి భవన నిర్మాణ కార్మికుల ఉపాధిని పొగొట్టారని మండిపడ్డారు. యువతకు, నిరుద్యోగులకు ఉద్యోగాలు లేకుండా వారి జీవితాలను అతాలకుతలం చేసిన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి చరిత్రలో మిగిలిపోతారన్నారు.

**శ్రీశైలం నియోజకవర్గంపై శిల్పాది సవతిప్రేమః**

శ్రీశైలం నియోజకవర్గంపై వైసీపీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డిది సవతి ప్రేమ అని తమ అక్రమ అస్తుల రక్షణ కోసమే వారు రాజకీయాలు చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డబ్బులు విసిరేస్తే ఓట్లను కొనవచ్చనే అనే అహకార దోరణిలో శిల్పా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామిని నేరవేర్చకపోగా తన గెలుపుకు, వైసీపీ గెలుపుకు కృషిచేసిన సొంత నేతలనే జైలుపాలు చేసిన ఘనుడు శిల్పా అని పేర్కొన్నారు. సామాజిక న్యాయం పేరుతో ప్రగల్బాలు పలుకుతున్న వైసీపీ నేతలకు నియోజకవర్గంలోని పదవులు పొందిన దళిత, బిసిల దగ్గర వసూలు చేసిన లక్షల గురించి తెలియదా అని ప్రశ్నించారు. టిడిపి హాయాంలో జరిగిన అభివృద్ధి తప్పా గడిచిన నాలుగున్నర సంవత్సరాల్లో ఏమి అభివృద్ధి జరిగిందని ప్రశ్నించారు. ఎన్నికలు సమీపిస్తున్నాయని టిక్కెటు రాదని భయంతోనే తన సభలకు జనాలు రారు అని డ్యాన్సర్లు, యాక్టర్లు వస్తున్నారని ప్రచారం చేసుకుంటూ దిగజారి ప్రచారం చేసుకుంటూన్నరని ఆరోపించారు.

## మహిళలపై జరుగుతున్న హింసాత్మక ఘటనలను ఖండించాలి

**కౌతాళంరూరల్, నవంబర్23, ప్రభాతవార్త;**

మహిళలు, బాలికలపై జరుగుతున్న హింసాత్మక ఘటనలను ఎప్పటికప్పుడు ఖండించాలని ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థ ఏటీఎల్ క్రిష్ణయ్య అన్నారు. ఈ మేరకు గురువారం అంతర్జాతీయ హింసా నిర్మూలన దినం సందర్భంగా ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక వెలుగు కార్యాలయ భవనంలో గ్రామస్థాయి లీడర్స్, భార్యాభర్తలు, బాలికలను కలిపి మహిళలపై జరుగుతున్న మానసిక, శారీరక హింసలను పోగొట్టడానికి మహిళల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కాలేజ్, నారాయణ జూనియర్ కాలేజ్, వెలుగు సంస్థ యాజమాన్యాల వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆర్డీటీ చైర్మన్ తిప్పేస్వామి, కేజీబీవీ ఎస్ఓ పుష్పలత పాల్గొని మాట్లాడారు. మహిళలకు, బాలికలకు సంబంధించిన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వేధింపులకు గురి చేసినా, హింసిచినా అలాంటి వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. తమ ఆర్డీటీ సభ్యులకు తెలియజేసినా న్యాయం కోసం పోరాడతామని చెప్పారు.

## వైయస్‌ఆర్ షాధితోఫా అప్లికేషన్ స్వీకరణ

**ఆళ్లగడ్డ, నవంబరు 23, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ పట్టణ పరిధిలోని 1వ సచివాలయంలో వైయస్‌ఆర్ షాధితోఫా అప్లికేషన్ షెక్ మహమ్మద్ రఫీ నుండి స్వీకరించడం జరిగిందని వార్డు వేల్ఫేర్ అసిస్టెంటు ఎం చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక సచివాలయంలో మాట్లాడుతూ గతంలో ఎంపిడిఓ పరిధిలో ముగ్గురికి వైయస్‌ఆర్ షాధితోఫా అమౌంటులు వచ్చాయన్నారు. కల్యాణమస్తు, షాధితోఫాలకు అర్హతగల వారి నుండి అప్లికేషన్‌లను పరిశీలించి పూర్తి వివరాలను స్వీకరిస్తున్నామన్నారు. పెళ్లికుమారుడు వైపు పెళ్లి కుమార్తెవైపు 300 యూనిట్లకు మించకుండా కరెంటు బిల్లు ఉండాలని మెట్టపొలం అయితే 10 ఎకరాలకు మించకూడదు, మగాణి అయితే 3 ఎకరాలకు మించకుండా ఉండాలన్నారు. 10వ తరగతి విద్యార్హత కలిగివుండాలన్నారు. పెళ్లి అయిన నెలలోపు మ్యారేజ్ సర్టిఫికెట్‌తో ధరఖాస్తుచేసుకోవాలని అబ్బాయికి 21 సంవత్సరాలు, అమ్మాయి 18 సంవత్సరాలు నిండివుండాలన్నారు. ఎస్సీలకు లక్ష రూపాయలు, ఎస్సీల్లో కులాంతర వివాహాలకు రూ.1.25 లక్షలు, మైనార్టీలకు లక్షరూపాయలు, బిసిలకు రూ.50 వేలు, బిసిల్లో కులాంతర వివాహాలకు రూజ75 వేలు, వికలాంగులకు రూ.1.50 లక్షలు, అమౌంట్లు అందించడం జరుగుతుందన్నారు. ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ప్రైమ్ 2.0 విధానాన్ని వెంటనే ఉపసంహారించుకోవాలి

**ఆళ్లగడ్డ, నవంబరు 23, ప్రభాతవార్తః** రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ శాఖలో ప్రవేశపెట్టిన ప్రైమ్ 2.0 విధానం ద్వారా ప్రజలకు నష్టం కలిగించే విధంగా దస్తావేజులేఖరులకు, స్టాంప్‌వెండర్‌లకు జీవనోపాదికోల్పోయే విధంగా ఉందని వెంటనే ప్రభుత్వం 2.0 విధానాన్ని ఉపసంహరించుకోవాలని ఆళ్లగడ్డ దస్తావేజులేఖరులు, స్టాంప్‌వెండర్ల సంఘం అధ్యక్షులు ఎం సంజీవరాయుడు, రామసుబ్బయ్య, లూకయ్యలు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సబ్ రిజిస్ట్రర్ కార్యాలయం వద్ద రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేస్తు పెన్‌డౌన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్, స్టాంప్‌ల శాఖలో ప్రైమ్ 2.0 విధానాన్ని తీసుకురావాలని నిర్ణయించడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వ చర్యలతో ప్రజల ఆస్తులకు భద్రత లేకుండా పోతుందన్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసే అస్తులకు సంబంధించి నూతన విధానంతో ఫిజికల్‌గా డాక్యుమెంటు ఇవ్వకుండా ఫోటోస్టాట్ డాక్యుమెంట్లు అందించడం దారుణమన్నారు. ఈవిధానాన్ని ప్రజలు కూడ తీవ్రంగా వ్యతిరేకిస్తున్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు. దస్తావేజు లేఖర్ల వ్యవస్థను లేకుండా చేయడంతో పాటు ఎవిడెన్స్ చట్టాన్ని కూడ తొలగించే విధానాలను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ శాఖలో పాతవిధానాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో షాబుద్దిన్, హరిబాబు, బాలయ్య, జీవన్‌బాబు, జయప్రసాద్,మధుసూధన్, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దహరివాణం తాగునీటి చెరువుకు కంచె ఎందుకు ఏర్పాటు చేయలేదు

**ఆదోని రూరల్, నవంబరు 23, ప్రభాతవార్త :** పెద్దహరివాణం తాగునీటి చెరువుకు కంచె ఎందుకు ఏర్పాటు చేయలేదో వివరణ ఇవ్వాలని జనసేన మండల అధ్యక్షులు యం తాహెర్‌వలి,యం పులిరాజులు డిమాండ్ చేశారు. గురువారం సబ్ కలెక్టర్,ఎంపిడిఓ కార్యాలయాల్లో ఏఓ,ఈఓఆర్‌డిలకు,ఆర్‌డబ్ల్యుఎస్ అసిస్టెంట్ ఇంజనీరుకు జనసేన నాయకులు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రభుత్వ తాగునీటి చెరువులో చిన్న పిల్లలు అందులో పడి చనిపోతున్న సంఘటనలు చూసి మరోసారి ఇలాంటి ప్రమాదాలు జరుగకుండ ఉండాలని 2020అక్టోబరులో కంచె ఏర్పాటు చేయాలని కోరుతూ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కంచెను ఏర్పాటు చేయడానికి మెజర్మెంట్/కొలతలు,ఎస్టిమేషన్/అంచనా నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి సంబంధిత అధికారులకు పంపించారా..?లేదా..అనే విషయం తెలియపరచాలని రాతపూర్వకంగా వివరణ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు శాంతా,మల్లికార్జున,వీరేష్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాల్లో స్పందన సద్వినియోగం చేసుకోవాలి

**కొలిమిగుండ్ల, నవంబరు 23, ప్రభాతవార్త**



ప్రతిరోజు సాయంత్రం గ్రామ సచివాలయాల్లో నిర్వహించే స్పందన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొలిమిగుండ్ల నూతన ఎంపిడిఓ సాయిక్రిష్ణ సూచించారు. గురువారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం స్పందన కార్యక్రమానికి అత్యంత ప్రాదాన్యత కల్పిస్తోందని, గ్రామీణ ప్రజలు సచివాలయాల్లో జరిగే స్పందన కార్యక్రమం సద్వినియోగం చేసుకొని, గ్రామ స్థాయిలోనే సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో పందుల నివారణపై పంచాయతీ కార్యదర్శులు, ఇతర అదికారులతో మాట్లాడి పందుల నివారణ కోసం చర్యలు చేపడతామని ఎంపిడిఓ సాయిక్రిష్ణ వెల్లడించారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతాం

**ఆదోని రూరల్, నవంబరు 23, ప్రభాతవార్త**

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతుందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా అన్నారు. గురువారం 6వ పట్టణ మహాసభలో ఎస్ఎఫ్ఐ నూతన పట్టణ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులు పోరాటాలకు సిద్దం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం 17మందితో ఆదోని పట్టణ నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన పట్టణ కమిటీ అధ్యక్షులుగా గౌస్,కార్యదర్శిగా శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా దినేష్,పవన్,నాగరాజు,సహాయ కార్యదర్శులుగా శశిధర్,గణేష్, నూరి,కమిటీ సభ్యులు 10మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. అనంతరం నూతన అధ్యక్ష,కార్యదర్శులు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ,జిల్లా కమిటీ పిలుపుతో పాటు పట్టణంలో డిగ్రీ కళాశాల భవనం నిర్మించేంతవరకు, నూతన విద్యావిధానానికి వ్యతిరేకంగా,ఎయిడెడ్ విద్యాసంస్థలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా స్థానిక విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఎస్ఎఫ్ఐ పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు,నాయకులు రాజు,గణేష్,రాజు,ఉదయ్,కిరణ్ పాల్గొన్నారు.

## మహిళా శక్తితో మహిళలే మహారాణులు

(మొదటి పేజీ తరువాయి ) :

ప్రతి మహిళకు నెలకు రూ.1500లు,తల్లికి వందనం పథకం ద్వారా కుటుంబంలో ఎంత మంది పిల్లలు చదువుతుంటే అంత మంది పిల్లలకు సంవత్సరానికి ఒక్కొక్కరికి రూ.15వేలు అందించడం జరుగుతుందని,మహిళలకు జిల్లా వ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం కలిపిస్తామని వీటి ద్వారా మహిళలు మహారాణుల్లా మారడం ఖాయమని ఆయన అన్నారు.ప్రస్తుతం సైకో జగన్ పాలనలో వైసీపీ గుండాలు,రౌడీలు మహిళల పై దాడులు చేయడం నడిబజారులల్లో మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం జరుగుతున్నా సైకో జగన్ ఖండించిన దాఖలాలులేవని ఆయన అన్నారు.ఇలాంటి సైకో జగన్‌ను ఇంటికి పంపించేందుకు మహిళలు నడుం బిగించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తిరుమలేష్ చౌదరి,రవీంద్ర నాయక్,స్థానిక నాయకులు జంగం కృష్ణయ్య,డోన్ నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్ మురళీ కృష్ణ గౌడ్,మండల కమిటీ చైర్మన్ ఉన్నం చంద్రశేఖర్,క్లస్టర్ ఇన్‌చార్జ్ బుగ్గానిపల్లె రమేష్,అడ్వకేట్ అరుణ్,టీడీపీ యువనాయకులు మన్నె భరత్‌రెడ్డి,కృష్ణుడు,చంద్ర,మద్దయ్య,లోకేష్ నాయక్,వెంకటేష్‌నాయక్, సుంకన్న, మద్దిలేటి, గోరుమానుకొండ నాయకులు అంజి,రాజశేఖర్,వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## మావెంట మీరు.... మనందరి వెంట బైరెడ్డి సిద్ధార్థరెడ్డి- సింగిల్‌విండో ఛైర్మన్



**మిడుతూరు, నవంబర్23, ప్రభాతవార్త:** మీరు ఇస్తున్న ప్రోత్సాహం ఊపిరితోనే మేము ధైర్యంగా గ్రామ అభివృద్ధికి పాటుపడుతున్నామని మా వెంట మీరు, మనందరి వెంట సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ ఛైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డిలు ఉన్నారని సింగిల్‌విండో ఛైర్మన్ తమ్మిదల నాగతులసిరెడ్డి అన్నారు. మండలంలోని నాగలూటి గ్రామంలో గ్రామ సర్పంచ్ తమ్మిదల ఉషారాణి అధ్యక్షతన పల్లెకు పోదాం కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా సింగిల్‌విండో ఛైర్మన్ మాట్లాడుతూ మొదటి నుంచి మాకు వెన్నంటి వస్తున్న నాగలూటి గ్రామప్రజల రుణం తీర్చుకోలేనిదన్నారు. ఇప్పుడే కాదు భవిష్యత్‌లో కూడా గ్రామంలో ఎవరూ ఊహించనివిధంగా అభివృద్ధి పనులు జరగబోతున్నాయన్నారు. సిద్ధార్థరెడ్డి,నాగలూటి ప్రజల ఆశీర్వాదంతో గ్రామ అభివృద్ధి కోసం మా కుటుంబం నిరంతరం పాటు పడుతుందన్నారు. సీఎం జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు మధ్య దళారుల బెడద లేకుండా వారి చేతికి అందుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమ పథకాల అమలు కోసం కోట్లు ఖర్చు పెడుతుందని, అవి వివిధ రూపాల్లో ప్రతిపక్ష ప్రతి ఇంట్లో ఉన్న ప్రతి వ్యక్తి లబ్ధి పొందుతున్నాడని సింగిల్‌విండో ఛైర్మన్ అన్నారు. జెడ్పీటీసీ పర్వత యుగంధర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను ఎలా అమలు చేస్తుందంటే ఇంట్లో నిద్రపోయిన వారిని లేపి వారికి అందాల్సిన పథకాలు అమలుపరిచి సీఎం జగన్ తన మాట నిలబెట్టుకుంటున్నాడన్నారు. ఇది రాష్ట్రంలోసంక్షేమ పథకాల విప్లవానికి నాంది అని ఈ పథకాల అమలుతీరును పల్లెకి పోదాం కార్యక్రమం ద్వార్వారరజల్లోకి మరింత తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లు వెంకటేశ్వరమ్మ, మండల ఉపాధ్యక్షుడు తుపాకుల నభిరసూల్, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ తువ్వ చిన్నమల్లారెడ్డి,వైకాపా మండల కన్వీనర్ తువ్వ లోకేశ్వరరెడ్డి, జిల్లా ఐటీ విభాగం అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి, జేఏసీ కన్వీనర్ రవి, తమ్మిదల చిన్నపుల్లారెడ్డి, మల్లు శివనాగిరెడ్డి, మల్లీశ్వర్‌రెడ్డి, చెరుకుచర్ల పుల్లారెడ్డి, వనం వెంకటరెడ్డి, జగదీష్, ఈఓఆర్‌డీ ఫకృద్దీన్, పంచాయతీ కార్యదర్శి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలే బుద్ధి చెబుతారు..

:- తెదేపా ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు



**ఆదోని రూరల్,నవంబరు 23,ప్రభాతవార్త :** రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగిస్తున్న వైసిపి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలే తగిన బుద్ధి చెబుతారని మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇంచార్జ్ మీనాక్షినాయుడు అన్నారు. గురువారం మండల పరిధిలోని చాగి గ్రామంలో బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇంచార్జ్ మీనాక్షినాయుడు గ్రామంలో ఇంటింటికి తిరిగి భవిష్యత్తుకు గ్యారెంటీ బాబు షూరిటీ కరపత్రాలను, బాండ్‌లను అందించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించిందని వైసిపి అధికారంలోకి వచ్చాక పథకాలన్నీంటిని తీసేసి కేవలం కక్ష్యసాధింపు చర్యలు చేసి శునకానందం పొందే పార్టీగా మిగిలిపోయిం దన్నారు. ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను మరియు రేపు బాబు అధికారంలోకి వస్తే చేయబోయే అభివృద్ధి-సంక్షేమ పథకాల గురించి వారికి వివరించారు. అలాగే సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు రామస్వామి,రంగస్వామి నాయుడు,బుద్దారెడ్డి, అయ్యప్పరెడ్డి,రామకృష్ణ,తెదేపా మండల అధ్యక్షులు బసవరాజు,నాగరాజు,చాగి మల్లికార్జునరెడ్డి,నాగప్ప, విశ్వనాథ్‌గౌడ్,శేఖర్,నరసప్ప,రఘు,మదిరె వీరేష్,రాము, గుల్లి,చక్రి,రమేష్,నాగరాజు,భీమలింగ,గ్రామస్తులు,గ్రామ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'రెవిన్యూ సమస్యలపై అప్రమత్తంగా వుండాలి-జెసి'



**కొలిమిగుండ్ల, నవంబరు 23, ప్రభాతవార్త :** స్పందన పిర్యాదులు, ఇతర రెవిన్యూ సమస్యలపై అప్రమత్తంగా వుండి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి పెర్కొన్నారు. గురువారం కొలిమిగుండ్ల మండలంలోని బి.ఉప్పలూరు, కల్వటాల, కొలిమిగుండ్ల తదితర గ్రామాల్లో పర్యటించి, ప్రభుత్వ భూములను పరిశీలించారు. బి.ఉప్పలూరు గ్రామంలో జిల్లా టూరిజం అధికారి సత్యనారాయణతో కలిసి కొండ ప్రాంతాల్లో వున్న బూములను పరిశీలించారు. ఆనంతరం మండలంలో రామ్‌కో పరిశ్రమ అవసరాల కోసం దరఖాస్తు చేసుకున్న భూములను ఆయన పరిశీలించారు. మరిన్ని వివరాలను అదికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ధోనీ ఆల్‌ఫ్రేడ్, డిప్యూటీ తహశీల్దార్ నాగేవ్వరరెడ్డి, మండల సర్వేయర్ సరిత, విఆర్‌ఒలు పుష్పలత, రామసుబ్బయ్య, సర్వేయర్లు కౌసల్య నీలావతి రామ్‌కో ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిరైతుకు పంట నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలి



**పత్తికొండ,నవంబరు 23,ప్రభాతవార్త :** ప్రతిరైతుకు పంట నష్ట పరిహారం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి అన్నారు. కేంద్ర కరువు బృందం మండలాల పర్యటనలో భాగంగా గురువారం జిల్లా వ్యవసాయాధికారి వరలక్ష్మి దేవనకొండ,పత్తికొండ,తుగ్గలి మండలాలను సందర్శించి పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కేంద్ర కరువు బృందం జిల్లాలోని మండలాల్లో పంటల నష్టాలను అంచనాలు వేస్తూ అలాగే వర్షాభావ పరిస్థితుల వల్ల నష్టాలని చూపించడం కొరకు కర్నూలు జిల్లాలోని మండలాలను నష్టపోయిన పంటలను చూపించడం కోసం మ్యాప్ చేయడం కొరకు రైతుల యొక్క పంట పొలాలను సందర్శించడం జరిగిందన్నారు. కరువు మండలాలను ప్రకటించిన రైతుల యొక్క నష్ట పరిహారాన్ని అంచనాలతో పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు యొక్క పంట నష్ట పరిహారం జాబితాను తయారు చేసి పక్కాగా అలాగే ప్రభుత్వం అందించే పంట నష్ట పరిహారం ప్రతిఒక్క రైతుకు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలియజేశారు. పత్తికొండ ఏడిఎ మోహన్ విజయ్‌కుమార్, కర్నూలు ఏడిఎ అగ్రనమి బాలవర్ధిరాజు,దేవనకొండ,పత్తికొండ,తుగ్గలి మండలాల వ్యవసాయాధికారులు మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు,రైతులు పాల్గొన్నారు.

### అక్రమ కలప రవాణాదారులకు..

# అండగా మారిన చలమ రేంజి?



**నంద్యాల,నవంబరు 23 పభాతవార్తప్రతినిధి :** ఫారెస్టు ల్లో అక్రమ రవాణాను అడ్డుకోవాల్సిన కొందరు అది కారుల అక్రమార్కుల వద్ద చేయ్యి చాపుతుండటముతో యద్దేశ్చగా కలప అక్రమ రవాణా సాగుతుందనే అరోపనలు బలంగా ఉన్నాయి.ఫారెస్టు డిపార్టుమెంటులో అక్రమ రవాహణాకు అడ్డంగా మారుతున్నారు. అందులో పని చేస్తున్న చాలా మంది చూపిచూడనట్లు వ్యవహరించడముతో అక్రమార్కుల రవాణా మూడు పువ్వుఉ అరుకాయలు దర్జాగా సాగుతుంది.ముఖ్యంగా ఎదురు రవాణా చేయు కొంతమంది అక్రమార్కులు చలమ అడ్డంగా చేసుకుని వారి కార్యకాపాలు సాగిస్తున్నారు. అ చలమ ప్రాంతంలో ఒక బొలోరో వాహనము అడవిలోకి సరాసరి వెళ్లి వస్తునా న్న అక్కడిఅదికారులు చూడటము తప్ప చేసింది ఏమి లేదని అంటున్నారు. ఇంతా నంద్యాల జిల్లా అటవీ శాఖ నిత్యము చోటు చేసుకుంటుంది.నిత్యము అంజనేయ కొట్టాలకు సంబందించిన వెదురు అక్రమ రవాణాదారుడు అటవీ శాఖ అదికారులు కళ్లు కప్పి

**మామూళ్ల మత్తులో కొందరు అదికారులు యదేశ్చగా అక్రమ కలప తరలింపు**

అర్‌యస్ గాజులపల్లె సమీపములోని బుగ్గిరోడ్డు ,పాత రైలు కట్ట వెంబడి బొలోరో వాహనంతో అడివిలోకి చొరబడి యద్దేశ్చగా వెదురు అక్రమ రవాణా చేస్తున్నాడని తెలుస్తోంది.వీరికి ప్రొటెక్షన్, వాచర్ల సహాకారము పుష్కలంగా ఉంటుందని అరోపనలు వినిపిస్తున్నాయి.అడవిని ప్రొటెక్షన చేయాల్సిన వాచర్లే అదికారుల కళ్లు కప్పి వెదురు అక్రమ రవాణా దారులతో చేతులు కలిపి అడవిని కొల్లకొట్టుతున్నారని విమర్శస్తునా న్రు. ఇదంతా ఈమద్య కాలంలో బసవాపురము చలమ రేంజిలో ప్రొటెక్షన్ వాచర్లకు సైకిల్లపై వెదురు తరలించే కూలీలకు సవాళ్లు కూడా విసురుకున్నారు. అదేమంటే మాలాంటి చిన్న పాటి కూలీలను పట్టుకొనే ఇబ్బందులు పెడుతున్నారు. కదా; నిత్యము అంజనేయ కొట్టాలకు సంబందించిన బొలోరో వాహనము ఏకంగా లోపలికి వెళ్లి వెదురు తరలిస్తుంది దాన్నెందుకు మీరు అడ్డుకోలేకున్నారు?అనే దానిపై ప్రొటెక్షన్ వాచర్లల సమాదాము వింటే అశ్చర్యము కలుగుతోంది? మీరు మాకు ఏమి ఇస్తున్నారు. మిమ్ములను అడవి లోపలికి పంపాడాని అంటు కూలీలపై అగ్రహాము వ్యక ్తం చేసినట్లు తెలుస్తోంది.అదికారులు దీనిని గమనించండి మీ క్రింది స్థాయి వాచర్లు మీకు తెలియకుండా చేస్తున్న తంతు,పొరపాటు ఎవరైన ప్రశ్నిస్తే ఇదంతా మా అదికారులు తెలిసే చేస్తున్నామని వారికి పంపాల్సిన వాటా వారికి పంపుతున్నామని అందుకు మేము ఇలా సహకరిస్తు పోతున్నామని సమాదానము దాట వేస్తున్నారు. దీనిత్తపై అదికారులు నిఘా పెంచు కుంటారో లేదా చూద్దాం..

## రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు..!

:- సిఎం జగన్ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నిలిపారు
:- మంత్రి తనయుడు గుమ్మనూరు ఈశ్వర్



**హొళగుంద,నవంబరు 23,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డికి రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్ల అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మ నూరు జయరాం తనయుడు,యువనేత గుమ్మనూరు ఈశ్వర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని పెద్దగోనెహాల్,ఎండి హళ్లి గ్రామాల్లో వై ఏపి నీడ్స్ సిఎం జగన్ కార్యక్రమానికి మంత్రి తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దగోనెహాల్ సర్పంచ్ కొత్తింటి వెంకటరెడ్డి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ నాలుగున్నరేళ్ల పాలనలో రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నిలిపారన్నారు. పెద్దగోనెహాల్ గ్రామానికి రూ.15కోట్ల14లక్షల నిధులు మంజూరు చేసి గణాంకాలతో సహా కళ్లకు కట్టినట్లు వెల్లడించి సంక్షేమ పథకాల బోర్డును స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలు కూడా నెరవేర్చి రాష్ట్ర ప్రజల మదిలో సిఎం జగన్ చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. అనంతరం గ్రామంలో వైకాపా జెండాను ఎండి హళ్లి,పెద్దగోనెహాల్ గ్రామాల్లో స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. రానున్న 2024ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి,మంత్రి గుమ్మనూరు జయరాంలను ప్రజలు ఆదరించి గెలిపించాలని కోరారు. అనంతరం గుమ్మనూరు ఈశ్వర్‌ను గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైకాపా యువ నాయకుడు డీలర్ రాఘవరెడ్డి,ఉపసర్పంచ్ వెంకటరాముడు,ఇంగళహాల్ సర్పంచ్ వెంకటరామిరెడ్డి,సచివాలయ కన్వీనర్లు ఎండి హళ్లి రంగస్వామి,కురువ రంగస్వామి,మర్రిస్వామి, ఎంపిపి తనయుడు ఈసా,సింగిల్‌విండో ఛైర్మన్ వందవాగిలి మల్లికార్జున,మాజీ జడ్‌పిటిసి రామ్‌భీమ్ నాయుడు,సచివాలయ మండల కన్వీనర్ ఇంగళదహాల్ మల్లికార్జున,శంకర్,పాండురంగ,సీనియర్ నాయకులు తిక్కస్వామి,యువ నాయకుడు ఎస్‌కె గిరి,మౌనేష్, ఎల్లార్తి లక్ష్మికాంత్,హొళగుంద హైస్కూల్ ఛైర్మన్ సిద్దయ్య,ఎంపిటిసిలు మల్లయ్య,శివన్న పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీతోనే అభివృద్ధి సాధ్య పడింది



**ఆదోనిటౌన్, నవంబర్23, ప్రభాతవార్త;** వైఎస్సార్సీపీతోనే అభివృద్ధి సాధ్య పడిందని వైఎస్సార్సీపీ పట్టణాధ్యక్షులు బి.దేవా, మున్సిపల్ ఛైర్‌పర్సన్ బోయ శాంత, జిల్లా వక్ఫ్‌బోర్డు అధ్యక్షులు రియాజ్‌అమ్మద్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం పట్టణంలోని 26వ వార్డులో సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14 సంవత్సరాలు పాటు రాష్ట్రాన్ని పాలించిన చంద్రబాబు ఒక్క సంక్షేమ పథకం అయినా ప్రజలకు అందించలేదని ఆరోపించారు. చంద్రబాబునాయుడు అసమర్థ ముఖ్యమంత్రి అని చెప్పారు. చంద్రబాబు రాష్ట్ర ఖజానాను కొల్లగొట్టి దొంగలకు పంచి పెట్టారని విమర్శలు చేశారు. జన్మభూమికమిటీల ద్వారా ప్రభుత్వ ఫలాలను ఆ పార్టీ అనుచరులకే అందించారే తప్పా ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు ఏమాత్రం దక్కలేదన్నారు. 14 యేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రగా మార్చిన ఘనత చంద్రబాబుకే దక్కిందని చెప్పారు. నేడు జగనన్న నాలుగున్నరేళ్ల పాలనలో 95 శాతం హామీలను నెరవేర్చి జననేతగా నిలిచారన్నారు. ప్రజాశీస్సులు జగనన్నకే ఉన్నాయన్నారు. 2024లో జరిగే ఎన్నికల్లో జగనన్న మళ్లీ సీఎం కావడం ఖాయమన్నారు. కల్లిబుల్లి మాటలు చెబుతూ ప్రజలను మభ్యపెట్టేందుకు టీడీపీ నాయకులు వస్తారని, వారి మాటలను నమ్మవద్దని, సంక్షేమ పాలనాదీశుడు జగన్‌నే ఆశీర్వదించి మళ్లీ సీఎంను చేద్దామని, అందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. కౌన్సిలర్ సైదానిబి, హాజీబాషా, నూర్‌బాషా, రహీం, మెహబూబ్‌బాయ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాల ప్రదర్శనకు విశేష స్పందన



**కర్నూలు విద్య, నవంబరు 23, ప్రభాతవార్త:** ఎంతో మంది త్యాగధనుల నిస్వార్థసేవా ఫలమే నేడు మనమంతా స్వేచ్ఛాగా ఉండగలిగే వాతావరణానికి నాంది అని కర్నూలు ఎమ్మెల్యే ఎం ఏ హాఫిజ్‌ఖాన్ అన్నారు. గురువారం ఉస్మానియా కళాశాల ఏర్పాటు చేసిన ముస్లీం స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాల ప్రదర్శన ప్రారంభించి విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామంలో కుల మతాలకు అతీతంగా ప్రలందరు ఐక్యంగా నడిచారని చాల మంది ముస్లింలు తమ ప్రాణాలను తృణప్రాయంగా దేశం కోసం త్యాగం చేశారని కొందరు కుటుంబాలను పొగొట్టుకుంటే తమ కొందరు తమ అస్తిపాస్తులను దేశం కోసం అర్పించారని తెలిపారు. ఈస్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలను సేకరించడంలో ప్రముఖ చరిత్రకారులు సయ్యద్ నసీర్ అహమ్మద్ కృషి ప్రశంసనీయమైనదన్నారు. సయ్యద్ నశీర్ అహమ్మద్ మాట్లాడుతూ తాను కేవలం 310 మంది ముస్లీం స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలు వారి చరిత్ర మాత్రమే సేకరించగలిగానని కొన్ని వేల మంది ముస్లీం స్వాతంత్ర్యసమరయోధుల చరిత్ర మరుగునపడిపోయిందని వాటిని వెలికితీసి నేటి తరానికి అందజేయవలసిన బాధ్యత చరిత్ర అధ్యాపకులపై ఉందనా న్రు. ఈపో ఎగ్జిబిషన్‌ను చూడడానికి ఉస్మానియా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులే కాకుండా నగరంలోని పాఠశాలలు, కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాఠశాల తనిఖీ



**చాగలమర్రి, నవంబర్ 23, ప్రభాతవార్త:** పెద్దబోధనం,చాగలమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను డిప్యూటీ డీఈవో మహబూబ్ బేగ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆయా పాఠశాలల్లో విద్యార్థుల పుస్తకాలను,గ్రేడింగ్‌లను ఆయన పరిశీలించారు.అలాగే విద్యార్థుల సామరా ్థ్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అభియాన్ ఏఎస్‌వో దస్తగిరిరెడ్డి,ఎంఈవో న్యాంతుల్లా,హెచ్‌ఎంలు కాత్యాయిని,మహబూబ్ బాషా,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాపై తప్పుడు ఫిర్యాదులు ఇస్తే కఠిన చర్యలు

-జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్

**నంద్యాల, నవంబరు 23, ప్రభాతవార్త ప్రతినిధి:** ఓటర్ల జాబితాలో ఓటర్ల నమోదు, తొలగింపు మరియు సవరణలకు సంబంధించిన ఫార్మ్-6, 7,8 ధరఖాస్తుల విషయంపై తప్పుడు ఫిర్యాదులు ఇస్తే సంబంధిత వ్యక్తులపై సెక్షన్ 31 ప్రకారం ప్రజాప్రాతినిధ్య చట్టం 1950 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ తెలిపారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం చేపట్టామని ఇందుకు సంబంధించి క్లైమ్ అండ్ అబ్జెక్షన్లలో తప్పుడు ఫిర్యాదులు ఇస్తే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని జిల్లా కలెక్టరు తెలిపారు. క్షేత్రస్థాయిలో విచారణలో తప్పుడు ఫిర్యాదులు అని తేలితే సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం ఒకసంవత ్సరం పాటు జైలు, లేదా జైలుశిక్షతోపాటు జరిమాన కూడ విధించవచ్చని తెలిపారు. ఈవిషయాన్ని గుర్తిరెగి నడుచుకోవాల్సిందిగా తప్పుడు ఫిర్యాదులు ఇవ్వకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టరు విజ్ఞప్తి చేశారు.

## కరువుకోరల్లో చిక్కుకున్న రైతన్నలు పట్టించుకోని వైకాపా ప్రభుత్వం



**బనగానపల్లెరూరల్,నవంబర్23,ప్రభాతవార్త:** రాష్ట్రంలో సాగునీరు అందక రైతులు సాగుచేసిన పంటలు ఎండిపోతూ వారు కరువుకోరలో చిక్కుకొని ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికి వారిని పట్టించుకోకుండా ఈ వైకాపా ప్రభుత్వం గాలికివది లేసిందని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆరోపించారు.ఇందులో భాగంగానే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాము అధికారంలోకి వస్తే కేవలం ఏడాదిలోనే ఆరు సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేస్తామని హామీ ఇచ్చి నేడు అధికారం చేపట్టి నాలుగున్నర సంవత్సరాలు అవుతునా న్న కూడా ఇచ్చిన హామీని విస్మరించారన్నారు.అలాగే జలయజ్ఞం ప్రాజెక్టులను మాటలకే పరిమితం చేశారన్నారు.అన్ని వర్గాల ప్రజలు,నిరుద్యోగులకు న్యాయం జరగాలంటే అది ఒక తేదేపాతోనే సాధ్యమవుతుందని ఆయన అన్నారు.గురువారం మండలంలోని పెద్దరా జుపాలెం గ్రామ ఇన్‌చార్జ్ పరిధిలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి అధ్య క్షతన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ముందుగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి గ్రామానికి చేరుకోగానే స్థానిక టీడీపీ నాయకులు,కార్యకర్తలు,మహిళలు మరియు బీసీ అభిమానులు పూలవర్షంతో గజమాలలతో ఘనస్వాగతం పలికారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ తేదేపా ప్రకటించిన ఆరు సంక్షేమ పథకాలతో కూడిన బుక్‌లెట్‌ను ప్రజలకు అందించి వాటి ప్రయోజనాలను వివరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ ఇచ్చే నాయకుడు నారా చంద్రబాబు నాయుడని అయితే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం రాష్ట్ర ఆస్తులను దోచుకోవడానికి గ్యారెంటీ ఇవ్వడం జరుగుతుందని ఆరోపించారు.అలాగే ఈ వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ వారికి అవగాహన కల్పించారు.అదే విధంగా ఈ వైకాపా ప్రభుత్వం రానున్న రోజుల్లో జరగబోయే రా ష్ట్ర అసెంబ్లీ ఎన్నిలను దృష్టిలో ఉంచుకుని మాత్రమే సామాజిక సాధికార బసు ్సయాత్ర చేపట్టడం జరిగిందన్నారు.అదే విధంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీల సంక్షేమం కోసం,సహాయం చేయడం కోసం కాదని ఆయన ఆరోపించారు.రైతుల పక్షపాతి అని చెప్పుకునే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేడు అధికారం చేపట్టిన తరువాత రైతన్నలను దగా చేశారన్నారు.అలాగే కరువుతో రా ష్ట్రంలోని రైతన్నలందరూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రాజెక్టులు పూర్తిచేసి ఉంటే రైతన్నలకు ఈ స్థితి పట్టేదికాదన్నారు.అదే విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాటతప్పను మడమ తిప్పని చెప్పుకుంటారు కాని జలయజ్ఞం ప్రాజెక్టులను పూర్తి చేసే విషయాన్ని మాటలకే పరిమితం చేశారన్నారు.అలాగే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్నో మోసపూరిత హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేయడం జరిగిందన్నారు.అధికారం చేపట్టిన ఏడాదిలోనే ఆరు సాగునీటి ప్రాజెక్టుల ను పూర్తిచేస్తామని మాటిచ్చి అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు అవుతున్నా ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేకపోయారన్నారు.ఈ వైకాపా పాలనలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం సంక్షోభంలో చిక్కుకుందన్నారు.అదే తేదేపా హయాంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి సోమవారం ప్రాజెక్టుల పురోగతి పై సమీక్షించి పనులను పరుగులు పెట్టించేవారని గుర్తు చేశారు.కాని సీఎం జగన్ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ప్రాజెక్టుల పనులు పడకేశాయన్నారు.ఈ వైకాపా ప్రభుత్వం ప్రగల్బాలు పలకడమే తప్ప పనులు చేయడానికి పనికిరాదని ఎద్దేవా చేశారు.టీడీపీ అధినేత చంద్రబాబు ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలతో ప్రజల జీవితాల్లో మార్పు రావడం తథ్యమని ఆశాభావం వ్యక్తం చేశారు.తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో 2014 నుండి 2019 వరకు పెద్దరాజుపాలెం గ్రామంలో రూ.2.85కోట్లతో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలను లెక్కలతో సహా ప్రజలకు వివరించారు. టీడీపీ,జనసేన నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు,మహిళలు,బిసి అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## నంద్యాల వన్‌టౌన్ సిఐగా బి వెంకటచలపతి



**నంద్యాల క్రైం, నవంబరు 23, ప్రభాతవార్త:** సాధారణ బదిలీల్లో భాగంగా కడప జిల్లా మైదుకూరు పిఎస్‌లో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న బి వెంకటచలపతి వన్‌టౌన్ సిఐగా బదిలీ అయ్యారు. గురువారం వన్‌టౌన్ సిఐగా పదవిబాధ్యతలు తీసుకున్నారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## ఓరియంటేషన్ ప్రొగ్రాంపై నర్సింగ్ సిబ్బందితో సమావేశం



**కర్నూలు అర్బన్, నవంబరు 23, ప్రభాతవార్త:** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో వివిధ విభాగాల నర్సింగ్ సిబ్బందితో ఓరియంటేషన్ ప్రొగ్రామ్ ద్వారా సమీక్ష నిర్వహించినట్లు ఆసుపత్రి డిప్యూటి సూపరింటెండెంట్ డా. ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. వివిధ విభాగాల్లో ఉండే నర్సింగ్ సిబ్బందితో పెషెంట్లకు సంబంధించిన ఓపి మరియు ఐపి విభాగాల్లో ఉండే కేషీట్ ఎలా ఫిల్ చేయాలి కేషిట్‌లో పెషెంట్‌కు సంబంధించిన వివరాలపై రెండు రోజులు పాటు ఓరియంటేషన్ ప్రొగ్రాం నిర్వహించి అనంతరం కేషిట్ పూర్తిగా ఫిల్ చేయాలని నర్సింగ్ సిబ్బందికి శిక్షణ ఇస్తు వారికి కొన్ని సూచనలు చేశారు. కేషిట్‌లో ఎటువంటి తప్పులు లేకుండా అధార్ అనుసంధానంగా అడ్రస్ మరియు పేరు పెషేంటుకు సంబంధించిన ప్రక్రియను ఎటువంటి తప్పులు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని నర్సింగ్ సిబ్బందికి తెలిపారు. కార్యక్రమానికి ఆసుపత్రి డిప్యూటి సిఎస్‌ఆర్‌ఎంఒ డా.హేమనలిని, అడ్మినిస్ట్రేటర్స్ శివబాల నగాజన్, డా.కిరణ్‌కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ జి 1 వెంకటతులశమ్మ, జీ 2 నాగమణి, సావిత్రిబాయి, పాల్గొన్నారు.

## నూతన మున్సిపాల్టి భవన నిర్మాణానికి రూ.2.31కోట్లు మంజూరు



**నందికొట్కూరు,నవంబర్ 23,ప్రభాతవార్త:** నందికొట్కూరులో నూతన మున్సిపాల్టి భవన నిర్మాణానికై రూ.2.31కోట్ల నిధులను మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం 829 జీఓను విడుదల చేసింది. పట్టణ జనాభా పెరగడంతో ప్రస్తుతం ఉన్న భవనం పరిపాలన విభాగాలకు ఇబ్బంది కరంగా ఉండడంతో పగిడ్యాల రోడ్డు నందు నూతన భవన నిర్మాణానికి అనుమతులు కోరడంతో ప్రభుత్వం స్పందించి నిధులు మంజూరు చేసినట్లుగా స్థానిక అధికారులు తెలిపారు. శాప్ ఛైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి కృషి వలనే నూతన భవనం మంజూరు అయిందని వైకాపా నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## సిఎంఆర్‌ఎఫ్ పేదల జీవితాలకు భరోసా



**నంద్యాల క్రైం, నవంబరు 23, ప్రభాతవార్త:** సిఎంఆర్‌ఎఫ్ ఆర్థికసాయం పేదల ప్రజల జీవితాలకు భరోసా కలి ్పస్తుందని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక కార్యాలయంలో నంద్యాల నియోజకవర్గంలోని మగ్గురు లబ్దిదారులకు పిఎంఆర్‌ఎఫ్ ద్వారా మంజూరైన రూ.3.10 లక్షల విలువగల చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా ఎమె ్మల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరం లాంటిందని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం కింద రోగులకు సిఎంఆర్‌ఎఫ్ ద్వారా చికిత్స అందించడానికి అవకాశం కల్పిస్తున ్నట్లు ముఖ ్యమంత్రికి నంద్యాల నియోజకవర్గ లబ్దిదారుల తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటికి నంద్యాల నియోజకవర్గంలో సిఎంఆర్‌ఎఫ్ ద్వారా రూ.6,01,54,000 విలువైన ఆర్థికసాయం పొందారని అదేవిధంగా ఎల్‌ఓసి రూ.10 లక్షల ఆర్థికసాయం లబ్దిదారులు పొందడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో లబ్దిదారులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## మహానందీశ్వరుని సన్నిధిలో ఐఏఎస్ పూజలు



**మహానంది, నవంబరు 23, ప్రభాతవార్త:** ప్రముఖ శైవక్షేత్రమైన మహానందీశ్వరుని దర్శనార్థం తెలంగాణకు చెందిన ఐఏఎస్ సంజయ్‌రావు కుటుంబ సమేతంగా వచ్చారు. ఆలయ దర్శనానికి వచ్చిన వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. అలంకార మండపంలో వేదపండితుల ఆశీర్వచనం, స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు. ఆయన వెంట మహానంది ఎస్ఐ నాగేంద్రప్రసాద్, వేదపండితులు రవిశంకర్ అవధాని, ఆలయ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.